# మా ఆవిడ హడావిడి

అజ్జరపు భాస్కరరావు (కళాభారతి)

●

ఆఫీసునుంచి వచ్చేసరికి 11 గం॥ అయింది. ప్రొద్దుటనగా తాగిన కాఫీనీళ్లు ఇంకా యుంటాయా చెప్పం. కడుపుకాలిపోతున్నాది. అంచేత చరచరామని వంటింట్లోకి వెళ్లిచూచాను వంట అయ్యిందేమోనని, కాని అటువంటి చిహ్నాలేమి కనుపించ సరిగదా మా జానకి జాడకూడాలేదు ఇల్లు అంతా గాలించాను పత్తాలేదు. పెరట్లో నూతిదగ్గర ఏవో సొణుగులు వినిపించుతున్నాయి. చూస్తినిగదా; మా జానకి స్నానంచేసి ఆతడిబట్టలతో చంకను బిందిపెట్టి వయ్యారంగా నోట్లో మంత్రాలు చదువుకుంటూ వచ్చింది. ఇదంతా చూచి ఇవాళ ఏదో ఆడావిడి యున్నాదని సులువుగా గ్రహించాను.

"ఏంజానకి వంట ఇంకా కాలేదా ఎంటి ?"

పూజేకాంది నంట ఎట్లా అవుతుంది బాబూ; ఒక గంటగాని ఓపికపట్టారంటే పూజ, వంట అయిపోతుంది. ఏకాదశినాడైయినా ఒక్క గంట ఆలశ్యమయితే తాళజాలని మొగవారు బాబూ మీరు, అంటూ చలిచేత వణుకుతూ జవాబిచ్చింది.

"అలా వణకకపోతే, పొడిబట్ట కట్టుకో రాదూ ?"

"అబ్బ వెళ్ళదురు. బాబూ మీకెందుకీ గొడవలన్ని."

"మళ్ళీ నాకెందుకంటుండే"

"ఇదెక్కడ గొడవోయ్ దేముడా! ఏదో నేను అఘోరిస్తుండే ఈ దొరగారికేమో మధ్యన. ఆబట్టలతోనే అన్నానికి కూర్చోడం; సంకురాత్రినాడైనా సంధ్యావార్చకపోవడం, ఓశుక్రవారంలేదు, ఓఏకాదశిలేదు, ఏగోజుపడితే ఆగోజున స్వంతత్తువరాలు, అసలు మడేలేదు. ఒకవేళ మడిగట్టితే ఆబట్టతోనే సిగరెట్లు కాల్చటంతో సహా ఎందుకు ఇవన్నీ ...తమకి తెలిసివుండాలిగాని." అని ఓ చిన్న లెక్చరు ఊవరగొట్టింది. ఆలాతడిబట్టలతో ఒణుకుతూనే." అవునుగాని పొద్దుట కాఫీ తాగావా?" అన్నా ఆమె వెఱ్ఱితనాన్ని అవుడుకుబోతుతనాన్ని చూచి నవ్వుతూ.

రారా కిష్టా! కాఫీహొటలుకు పోదాము, యీవేళ రెండుగంటలవుతుంది గాబోలు వంట అయ్యేసరికి! అన్నాను మాఆవిడకు వినిపించినట్లు.

"అదోందిగదూ మనికి పెద్దచుట్టము ఎప్పుడు వచ్చినా వద్దందు" అంది మూతివిరుచుకుంటూ మా జానకి.

"నీకుకూడా ఏమైనా తెచ్చిపెట్టమన్నావా ? పూరీ, ఇడ్లీ, గాని." అక్కర్లేదు బాబూ వెధవ ఇడ్లీలు, పూరీలును. శూద్రుడుచేసిన చెట్నీ, పంచముడుచు పచ్చడీని, ఏలాపోతాయో నోటికి. అసహ్యం అవి తిండం. ఛీ. తూ." అని వాంతిచేసుకోబోయింది.

"మొహమాటపడకు అసలే ఆకలితో నున్నావు."

నాకేమొహమాటంలేదు గాని తమరు దయచేదురూ... మీతోటి ఎవరూ సంభాషించలేరు. అవతల పొయ్యారాదిపోతుంది. అంటూ పోయింది, మాకృష్ణుని వెంటపెట్టుకొని క్లబ్బుకు పోయాను. చూసేరా మాఆవిడి హడావిడి. ఈకాలంలో ఇంత ఆచారస్తుల్లుని చూడలేదు మాజానకినితప్ప... శెలవు. ఇంకా జానికి సంగతి మళ్లీ సంచికలో మనవిచేసుకుంటా. గుడ్ బై.


## కంఠాభరణం

* పటాలుకట్టించుకోదగిన మూడురంగుల పెద్దబొమ్మలు 40. అనేక వ్యాసరాజములు.

దళసరి ఆంటిక్ కాగితముమీద క్రౌన్ క్వార్టో పెద్దసైజులో అచ్చయి ఇంగ్లీషుబైండు చేయబడిన పెద్ద గ్రంథం. పోస్టేజితో సహా రు. 3-0-0 మాత్రమే. వీ. పీ. పద్ధతిలేదు. మనియార్డరు చేసినవారికే రిజిస్టరుద్వారా నేడే పంపగలం. వ్రాయండి.

విలాసము: శ్రీ శృంగార్స్, 15 న్యూ స్ట్రీట్, మన్నడి, మదరాస్.